# 12

# శపించబడిన జీవితంగల వ్యక్తి

## (2 రాజులు 4:14, 27, 29, 42, 43;

## 5:5, 10, 14-16, 19-27; 6:15; 8:4, 5)

నయమాను స్వస్థత అనేది సుదీర్ఘ వివరణతోపాటు, అనేక రీతులుగా విశేషమైంది. 2 రాజులు గ్రంథంలోని ఐదవ అధ్యాయమంతా ఈ వివరాలతో నిండియున్నది. ఇప్పటికే రెండు పాఠాలు ఈ కథ కొరకు వినియోగించాం, మరొక పాఠాన్ని కూడ కేటా యించవలసియున్నది: ఆ కథాశేషము గేహజీ పై కేంద్రీకృతమవుతుంది. 5వ అధ్యాయం యిద్దరు వ్యక్తుల మధ్యగల తారతమ్యాలను సూచిస్తుంది: నయమాను మరియు గేహజీ. "నయమాను ఒక కుష్ఠువానిగా ప్రారంభమై దేవుని సేవకునిగా ద్విగుణీకృతుడవుచున్నాడు. గేహజీ ఒక సేవకునిగా ప్రారంభమై ఒక కుష్ఠువానిగా హీనస్థితికి దిగజారాడు."[1]

**గేహజీ లక్షణాలు (4:14, 27, 29, 42, 43; 6:15; 8:4, 5)**

"గేహజీ" అన్న పేరుకు బహుశ "దర్శనపు లోయ"[2] అని అర్థం. యిక ఈ నేపథ్యమునకు మించిన వివరణ మనకెక్కడా లభించదు. అతడు ఎలీషా దగ్గర ఎప్పటినుండి పనిచేస్తున్నాడో ఎప్పుడు ఈ పనిలో చేరాడో అన్న వివరణలు కనపడవు. ఒక విషయంమటుకు తేటతెల్లమవుతుందేమంటే అతడు ఒకానొక ప్రవక్తల పాఠశాలలనుండి అతన్ని ఎంపిక చేసుకొనియుంటాడు. బహుశ అతడు ఆ విద్యార్థులందరిలోకెల్లా తెలివితేటలు, పైకొచ్చే లక్షణాలుగలవాడై యుంటాడు. నామట్టుకైతే అతడు తన జీవితంలో ఒక గొప్ప అవకాశాన్ని పొందినవాడని చెబుతాను. ఎందుకంటె ఎలీషాతో కలసి ప్రయాణాలు చేయడానికి, అతనివద్దనుండి ఎన్నో ప్రాముఖ్యమైన విషయాలు నేర్చుకోడానికి, అంటే ఏలీయా దగ్గర అతడు నేర్చుకున్న విషయాలు నేర్చుకోడానికి. ఒకవేళ గేహజీ గనుక తనకు లభించిన ఆ చక్కని అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకొనియున్నట్టయితే ఈ రోజు మనకు ఇశ్రాయేలు యొక్క ఉత్తర రాజ్యంలోని *ముగ్గురు* గొప్ప ప్రవక్తలను గురించి చెప్పుకునేవాళ్ళం: ఏలీయా, ఎలీషా, మరియు గేహజీ.

యింత వరకు మన పఠనంలో, ఈ గేహజీలోని శక్తి సామర్థ్యాలను గురించే చూడగల్గినాము. గేహజీ సూక్ష్మ దృష్టిగలవాడు ఎలా అంటే ఆ షూనేమియురాలైన స్త్రీ ఒక కుమారుని కోరుకుంటుందని గ్రహించగల్గినందుకు (4:14). గేహజీ నమ్మకాన్ని (నిజాయితీని) నిలబెట్టుకునేవాడు. అందుకు అతని నమ్మి ఎలీషా తన చేతి కఱ్ఱను అతనికిచ్చి చనిపోయిన బాలుని పై పెట్టమని చెప్పినాడు (4:29). పెద్ద పెద్ద రాజులు దగ్గరకు కూడా వెళ్ళి తన యజమానుని గురించి చెప్పుకోగల సత్తాగలవాడు (8:4, 5).

అదే సమయంలో, గేహజీలోని ఆత్మీయ అసమర్థత కూడ వ్యక్తమవుతుంది. రోదిస్తున్న తల్లిని ఓదార్చగలవాడు (4:27). కొద్ది ఆహారంతో వందమందిని పోషించవలసిందిగా

కోరినప్పుడు అది అంత సాధ్యమైన విషయంకాదని ఎదుర్కొన్నవాడు గేహజీ (4:42, 43). ఆరామీయుల సైన్యాలను చూచినప్పుడు భయకంపితుడైనవాడు గేహజీయే (6:15).[3]

ఏదెలావున్నా, గేహజీలోని లోటుపాట్లు అంతగా పట్టించుకోదగినవి కాదు, క్షమించి మర్చిపోదగినవి. యేసు యొక్క అపొస్తలుల్లో ఉన్న లోటుపాట్లకంటె అంత తీసిపోయినవి కావు. వారు కూడ తర్వాత గొప్ప వ్యక్తులుగా మారినవారే. చివర్లో, గేహజీ గమ్యం కొన్ని పరీక్షల పై ఆధారపడియుంది, వాటన్నింటిలో ఈ సేవకుడు ఓడిపోయాడు.

## గేహజీ పరీక్షలు (5:5, 10, 14-16, 19-26)

### కరుణను కోరే పరీక్ష

గేహజీకి ఎదురైన పరీక్ష కరుణ దయలకు సంబంధించినది. గత పాఠంలో గేహజీ నయమానునొద్దకు ఎలీషా పంపబడిన దూత లేక సందేశకుడని చెప్పుకున్నాం. దాంట్లో నయమాను యొర్దానులో మునగవలసిందిగా కోరబడినాడు (5:10). గేహజీ యింట్లోనుండి బైటకు రాగానే అతని కళ్ళు జిగేలుమనే ధనవస్తు కనకాల రాసులు అతనికి ఎదురు పడినట్లు ఊహించుకోడానికి ప్రయత్నించండి. ఆ నయమాను సేవకుల దగ్గరున్న బంగారు, వెండి విలువైన వస్త్రాలు చూచేసరికి అతని గుండెల్లో ఆశల గుఱ్ఱాలు పరుగెత్తాయి. గుండె వేగంగా కొట్టుకోవడం ప్రారంభమయింది (5:5బి). యింతలో ఆ బహుమతులు భారాన్ని మోస్తున్న జంతువులు నయమాను సపరివారం యొర్దానుకు తూర్పు దిశగా మళ్ళి వెళుతుంటే గేహజీ ఎక్కడలేని నిరాశా నిస్పృహలకు గురయ్యాడు.

మరికొన్ని రోజుల తర్వాత, నయమాను ఆ బహుమానాలతో తిరిగి రావడం గేహజీ చూచి సంతోషంతో పొంగిపోయాడు (5:15). వారంతా వచ్చి ఆ బహుమానాలన్ని ఎలీషాగారికి కట్ట బెట్టాలనుకొంటే ఎలీషా నిరాకరించడం చూచి గేహజీ అచ్చెరువు చెందాడు (5:16ఎ). గేహజీ యొక్క ఆలోచనలు ఎలా ఉన్నాయో నేను ఊహించుకోగలను: "ఎవరికైన బహుమానం కావాలంటే మనం యిస్తాం – మనం యివ్వగలిగిన దానికంటే యింకా ఎక్కువ వాళ్ళు పొందాలన్నా అది కుదరని పని. మన బీరువా ఖాళీగా ఉంది, ఎలీషా ఒక క్రొత్త అంగీ వాడుకోగలడు. యిలా అనుకుంటే మరి నేను కూడ వాడుకోవచ్చు! సరే అదంతా ప్రక్కకు పెట్టినా ఈ ప్రవక్తల పాఠశాలల సంగతేంటి, వాటిల్లో ఉన్న అక్కరలేంటి? ఈ అన్యులకు 80,000 డాలర్లయినా లెక్క లేదు. దానితో ఏదో ఒక మంచి పని చేయడం మంచిదిగదా! అసలు నా యజమానుడు ఏమనుకుంటున్నాడు?" ఏదయితేనేం, ఎలీషా మాత్రం దీనికంగీకరించడం లేదు (5:16బి), అందువల్ల నయమాను అతని సమూహం తిరుగు ముఖం పట్టినారు (5:19బి).

ఆ సమూహమంతా బారులు తీరివెళుతూ ఉంటే దాన్ని గుడ్లప్పగించి చూస్తున్న గేహజీ మనసులోని సంచలనాన్ని ఒక దైవప్రేరేపిత రచయిత ఎంతో ఆసక్తికరంగా వివరిస్తున్నాడు: "సిరియనుడైన యీ నయమాను తీసికొని వచ్చినవాటిని అంగీకరించుటకు నా యజమానునికి మనస్సు లేకపోయెను" (5:20ఎ). యిక్కడ "విడిచిపెట్టుటకు" అనే మాట గమనిస్తే: "ఈ అరామీయుడైన నయమానుని *వదలిపెట్టాడు*" అని అర్థం. గేహజీకి ఈ నయమాను ఒక శత్రువువలె మిగిలి పోయాడు. ఎందుకంటె "ఒక యూదా బాలికను ఎత్తుకొనిపోయినందుకు,

ఒక కుష్ఠువానిగా చావాల్సినవాడు బ్రతికి బైటపడడం."[4] గేహాజీ మనస్సులో, నయమానుకు తప్పక శిక్షపడాలని అనుకున్నాడు; ఎలీషా అతనిచ్చినవన్నీ మాత్రమేకాదు, యింకా ఎక్కువ కూడ తీసుకోడానికి అర్హుడు కాని "అతన్నంత సులువుగా విడిచిపెట్టాడు."

దయ కరుణ అనే పరీక్షలో గేహాజీ తప్పిపోయాడు. ఈ కథ యొక్క ఒక ఉద్దేశమేమంటే, ఎవరైనా సరే వారివారి జీవితాల్లో దుఃఖాన్ని ఎదుర్కొనేవారు. వారు ఏ దేశస్తులైనా సరే, ఏ జాతివారైనా సరే వారిని యూదులు తప్పక కరుణించడం నేర్చుకోవాలని. కాని ఈ పాఠం నేర్చుకోవడంలో యూదులు ఎంతో యిబ్బందిపడ్డారు (చూడు లూకా 4:27, 28). దేవుడు కనికరమును కోరుతున్నాడని యేసు క్రొత్త నిబంధనలో ప్రత్యేకించి చెప్పాడు (మత్తయి 9:13). "కాబట్టి యేసు కనికరపడి" అనే మాట మరీమరీ వాడబడింది (మత్తయి 20:34; మార్కు 1:41). పౌలు యిలా వ్రాస్తున్నాడు, "కాగా, దేవునిచేత ఏర్పరచబడినవారును పరిశుద్ధులును ప్రియులునైనవారికి తగినట్లు, మీరు జాలిగల మనస్సును, ..." (కొలొస్సయులకు 3:12).

లూకా సువార్త 10వ అధ్యాయంలో ఒక యాజకుడు, ఒక లేవీయుడు ఈ కనికరం అనే పరీక్షలో తప్పిపోయిన సంగతిని గూర్చి యేసు చెప్పియున్నాడు (30–32 వచనాలు). అదే సందర్భంలో ఈ పరీక్షలో ఉత్తీర్ణుడైన సమరయుని గురించి కూడ ప్రస్తావించాడు (33–35 వచనాలు). ఈ కనికరం అనే పరీక్షలను ప్రతి రోజు ఎదుర్కోవలసిందే, ఎందుకంటే బీదలెప్పుడు మన చుట్టూవుంటున్నారు గదా. మనం మన స్వార్థాన్ని ప్రక్కన పెట్టివేయడానికి దేవుడు మనకు సహాయము చేయును గాక! "మనం మన పరిధినుండి బైటకువెళ్ళి," ఎవరు ఏ అక్కరలో యున్నారో వారి అవసరతలు ప్రేమతో తీర్చాలి (గలతీయులకు 6:10; ఎఫెసీయులకు 4:28బి).

**నిజాయితీకి పరీక్ష**

ఎలీషా నయమాను దగ్గర ఈ బహుమానాలు ఎలాగు తీసుకోడని గేహాజీ నిశ్చయించుకున్నాడు. యిలా ఆలోచించాడు, "యెహోవా జీవముతోడు నేను పరుగెత్తికొనిపోయి అతని కలిసికొని అతనియొద్ద ఏదైనను తీసికొందుననుకొనెను" (2 రాజులు 5:20). గేహాజీ ప్రతిజ్ఞ ఎలా నిలుపుకున్నాడు. "**యెహోవా** జీవముతోడు" (16 వచనముతో పోల్చు); అతడు మోసాన్ని అబద్ధాన్ని కప్పిపుచ్చుకోడానికి పరిశుద్ధ దేవుని నామాన్ని ఉచ్చరించాడు. ఈ రోజున కూడ ఎందరో వారి వారి వాదనలను నిలబెట్టుకోడానికి సమర్థించుకోడానికి దేవుని నామాన్ని అపవిత్రపర్చుచున్నారు. "నీ నామము [పరిశుద్ధపర్చబడునుగాక]" (మత్తయి 6:9; AB); గమనిద్దాం, అంత చులకనగా ఎగతాళిగా మాట్లాడకూడదు (నిర్గమకాండము 20:7).

నయమాను సమూహమంతా యిప్పటికే వెళ్ళిపోయారు (2 రాజులు 5:19బి); అది చాలా పెద్ద గుంపు, కొందరు కాలినడక (పాదచారులు) చాలా మెల్లగా నడుస్తుండవచ్చు. ఒకవేళ గేహాజీ పరుగెత్తియుంటే, వారిని కలుసుకునేవాడు. "నయమానును కలిసికొనుటకై గేహాజీ పోవుచుండగా" (5:21ఎ).

గేహాజీ వారిని కలుసుకోడానికి వెనుక పరుగెత్తి రావడం నయమాను గమనించి ఆ సమూహాన్ని ఆపివేశాడు. 21వ వచనం ఏమని చెబుతుందంటే "అతడు తన రథాన్ని దిగి వచ్చాడు" అని. యిక్కడ ఈ ఖ్యాతి గాంచిన నాయకుని ప్రవర్తనలో ఎంతో గొప్ప మార్పును

గమనిస్తున్నాము. అతడు యొర్దాను అనుభవంలోనికి రాకముందు "తన రథం దిగి" ఒక సామాన్యమైన సేవకునికై గౌరవ వందనం చేయడం తనంతటి వానికి చిన్నతనంగా భావించేవాడు.

"క్షేమమా" అని ఆ నాయకుడు అతని అడగడంలో ఆ నాయకుని ముఖంలో ఏదో కొంత నిరుత్సాహం కనబడియుండవచ్చు (5:21సి). గేహజీ బాగా పరుగెత్తియున్నాడు గనుక రొప్పుతూ, ఊపిరి కంట్రోల్ చేసుకొంటూ ఉండవచ్చు. కొంతసేపటికి జవాబు యివ్వడం గమనిస్తున్నాం, "ఆ అంతా క్షేమమే" (5:22ఎ).[5] యిక ఈ సేవకుని నోటిలోనుండి ఒక్కొక్క మాట బైటకు రావడం, దానివెనుకవున్న చెడ్డ ఆంతర్యం గమనార్హం:

> అబద్ధం #1: "మా యజమానుడు నన్ను పంపియున్నాడు" (5:22బి).
>
> అబద్ధం #2: "[ఎలీషా మీతో చెప్పమని చెప్పాడు] – ప్రవక్తల శిష్యులలో యిద్దరు యౌవనులు ఎఫ్రాయిము మన్యమునుండి నాయొద్దకు ఇప్పుడే వచ్చిరి" (5:22సి). మరి యిలాంటి యువకుడు బేతేలు పాఠశాలనుండి వచ్చియుండవచ్చు.
>
> అబద్ధం #3: "[ఎలీషా ఈ మనవి పంపుచున్నాడు:] 'నీవు వారికొరకు రెండు మణుగుల వెండియు రెండు దుస్తుల బట్టలును దయచేయుమనెను' " (5:22డి). (బహుశ గేహజీ ఎంతో కావాలని కోరుకొనియుంటాడు గాని వారిని నమ్మించడానికి ఏదో ఒక కథ అల్లాలి కాబట్టి అతను అంతా సంపాదించుకోలేక పోయాడు.)

నయమానుకు ఎలాంటి అనుమానం కలుగలేదు, అసలు గేహజీ వచ్చి అడిగినందుకే అతనికెంతో సంతోషమనిపించింది. తన కృతజ్ఞత తెలుపుకోడానికి దాన్నొక సరైన అవకాశంగా భావించియున్నాడు. గేహజీ ఒక తలాంతు వెండినే అడిగియున్నాడుగాని అతడు రెండు యివ్వడానికి సిద్ధంగావున్నాడు (5:23ఎ). ఆ సేవకునికి అది ఎంతో సంతోషమనిపించవచ్చు, కాని తూర్పు దేశ మర్యాద ప్రకారం, అతడు దానికి అంగీకరించకుండవుండాలి. నయమానైతే అతన్ని బ్రతిమలాడటం అనే మర్యాదను పాటించి అతడు అంగీకరించేలా "బతిమాలెను"[6] (5:23బి). ఈ మాటలకు గేహజీ మాటవరసకు "సరే" అని అంగీకరించాడు. వెంటనే నయమాను తన పనివారితో రెండు తలాంతుల వెండి, రెండు సంచుల్లోను, మరియు బట్టలు కూడ పంపించమని ఆజ్ఞాపించాడు (5:23సి). ఈ బరువంత కలసి 120–150 పౌనులు (55–68 కిలోలు) అయుండటంవలన యిద్దరు సేవకులనిచ్చి ఎలీషా వద్దకు పంపించాడు (5:23డి).

చివరకు, గేహజీ నయమాను యొక్క సేవకులు "ఆ కొండరు" చేరినారు (5:24ఎ). యిక్కడ "కొండ" అనే హెబ్రీ పదం లోపించినందువల్ల దీన్ని[7] (KJV "గోపురం" అని చెబుతుంది). అంటే, ఆ పట్టణం చివర్లోవున్న ఒక పేరుగాంచిన గోపురం అయుండవచ్చు.[8] యిక ఆ మనుష్యులు ఆ స్థలం దాటి ముందుకు పోవటానికి గేహజీకి ధైర్యం లేదు. ఒకవేళ పట్టణం దాపునకు వస్తే ప్రజలంతా చూస్తారని, ఏదేదో ప్రశ్నలువేసి ఆరాతీస్తారని భయం కదా! ఒకవేళ గనుక నయమాను సేవకులు ఎలీషాగారి యింట్లోకెళితే ఎవరో యిద్దరు ప్రవక్తల

శిష్యులు ఎలీషాగారింటికి వచ్చారు గదా వారున్నారా అని ఎన్క్వయిరీ చేస్తారు.

గేహజీ ఆ వ్యక్తులను ఆపివేసి తిరిగి నయమాను నొద్దకు పంపివేశాడు (5:24డి). అతను బహుశ యిలా చెప్పియుంటాడు: "అయ్యా యింతవరకు చాలు యిక నేను తీసుకెళతానులే. నయమానుగారు త్వరగా యింటికెళ్ళే తొందరలోవుంటాడు మీరు త్వరగా వెళ్తే మంచిది. ఈ బహుమానాలు సహాయం, ఎలీషా గారికి ఎంత మేలుకరంగావున్నాయని దయచేసి చెప్పండి." ఈ మనుష్యులెంతో ఆశ్చర్యపడివుంటారు, కాని ఆ సామాగ్రి అంతా గేహజీగారికి అప్పగించి (5:24బి), తిరిగి వెళ్ళారు (5:24ఇ).

యిక్కడ వాక్యభాగం ఏమని చెబుతుందంటే: "గేహజీ వాటిని [బహుమతులు] తీసికొని యింటిలో దాచెను" (5:24సి). యిది ఆ ప్రాంతంలో వేరే యిల్లు అయియుండవచ్చు. కాని గేహజీ తన యజమానితో ఈ నిరాడంబర గృహమును పంచుకొన్నాడు. ఈ క్రింద వివరణ నా మనసునుండి తెలుపుచున్నాను:

> తన రెండు చేతులతో మోయలేని బరువుగల సంచులతో ఆ గుట్టమీదనుండి గబగబాదిగినాడు. ఆ పట్టణ శివారుల్లోకి చేరుకుని ఆ గొందులు సందుల గుండా నడుస్తున్నాడు. అప్పుడప్పుడు ఆగి ఆ బరువు దించి ఊపిరి తీసుకుంటున్నాడు. వెంటనే ఆ యింటి ముందు తలుపు తీసి తొంగి చూచినాడు. హమ్మయ్యా! ఎలీషాగారు లేదండి. మంచిది! త్వరత్వరగా ఆ బ్యాగులు పట్టుకొని తాను పడుకునేదగ్గరకు పరుగుపరగు దీశాడు. ఆ బ్యాగ్లు ఒక మూలన పెట్టి పాత గుడ్డతో కప్పివేశాడు. యిక ఏం తెలియనట్టే వెళ్ళి తన పని తాను యధావిధిగా చేసుకుంటున్నాడు. ఆహా! తీసికొచ్చిన సొమ్మంతా మూలన ఆ పనికిమాలిన చింపిరి గుడ్డల్లో దాచి పెట్టినాడు ఎంతమంచి పనో! హాయిగా గాలి పీల్చుకున్నాడు, నిట్టూర్చాడు. నయమానును (ఒక గొప్ప సైన్యాధికారినే) దోచుకోగల్గినాడు, తననుతాను భాగ్యవంతునిగా చేసుకున్నాడు. ఆ సొమ్ముతో తానేమైనా కొనుక్కోగలడు. ఆ బంగారు వెండి విలువగల వస్త్రాలు.[9] ఒక గొప్ప సంపన్నుడైన వ్యక్తిగా సమాజంలో బ్రతకగలడు. "ఒలీవ వనములు, ద్రాక్షతోటలు, గొఱ్ఱెలు, ఎడ్లు అన్ని కలిగి జీవించగలడు" (26సి వచనం). "ఆడ, మగ పనివాళ్ళను కొనుక్కోగలడు" (26డి వచనం). యిప్పటి దాకా ఒక సేవకుడులాగ, బ్రతికినాడు రేపు యిప్పుడు తన క్రింద సేవకులు బ్రతుకుతారు. తనకు సేవ చేస్తారు. ఏదైతేనేం ఎలీషాకు మాత్రం అనుమానం రానేరాకూడదు, ఆహా! గేహజీ ఎంతదాకావచ్చాడో యిక తన బట్టలు సర్దుకున్నాడు. దుమ్ముధూళి దులిపేసుకున్నాడు, తల గడ్డం దువ్వుకున్నాడు యిక యధావిధిగా ఎలీషాగార్కెడవున్నారో వెతుక్కుంటూ వచ్చారు.

"అతడు లోపలికి పోయి తన యజమానుని ముందరనిలువగా" (5:25ఎ), అంతా అమాయకుడిలాగ కనబడాలని ప్రయత్నించాడు. నేను చిన్నతనంలోవున్నప్పుడొక తప్పు చేశాను. మా అమ్మ చూచింది, కాని నేను తప్పు చేశాను అన్నట్లు కనబడడానికి ప్రయత్నించాను! బహుశ మీ చిన్నప్పుడు ఈలాంటి అనుభవం నీకు ఉండివుండవచ్చు.

ఎలీషా అతన్నడిగినాడు, "గేహజీ నీవెచ్చటనుండి వచ్చితివి?" (5:25బి). అతను జవాబిచ్చాడు, "నీ దాసుడనైన నేను ఎచ్చటికిని పోలేదనెను" (5:25సి). వారు ద్వేషించే శత్రువుతో అబద్ధాలాడటం మంచిదేలే అనుకున్నాడు, కాని యిప్పుడు దేవుని యొక్క ప్రవక్తతోనే అబద్ధలాడుచున్నాడు. అబద్ధాలతో వచ్చే ప్రమాదమదే. ఒకడు అబద్ధం ఆడినాడంటే అది కప్పిపుచ్చుకోడానికి మరొక అబద్ధం ఆడవలసింది, ఒక అబద్ధం మరొక అబద్ధాన్ని కంటుంది. "అయ్యో! కొన్ని సార్లు మనం ఒక సాలీడు గూడును అల్లినట్లు అల్లి ఒకరిని మోసపర్చపోయి

మనం మోసపోతున్నాం!"[10] గేహజీ తన నమ్మకత్వమును (నిజాయితీని) కోల్పోయాడు ఆ పరీక్షలో విఫలులయ్యాడు; ఓడిపోయాడు.

బహుశ ఈ రోజున అనేకులు ఈ పరీక్షలో విఫలులవుతున్నారు సుమా; అదే నేనెంతో బాధపడుచున్నాను. అపనమ్మకత్వం విపరీతంగా పెరిగిపోతుంది. ఒక అన్యునితో అబద్ధ మాడటంలో తప్పేమి లేదు అని గేహజీ భావించినాడు. మరొకరోజు (తాను "నమ్మకమైన" వాళ్ళు అని చెప్పుకునేవారు), ఒక్కొక సమయంలో పరిస్థితులను బట్టి అబద్ధమాడటంలో తప్పేమిలేదు: గవర్నమెంటుకు టాక్స్‌కట్టడంలో, దార్లో పోలీసువాళ్ళు నిన్ను ఆపి విపరీతమైన స్పీడులో వెళుతున్నావన్నప్పుడు, పెద్ద పెద్ద సంస్థలలో కొన్ని సందర్భాలలో అబద్ధలాడడం. ఏదైతేనేం అబద్ధాలాడడం అంటే అబద్ధాలాడడమే సుమా – అది అబద్ధాలెవరు చెబుతుంది, ఎవరితో చెబుతుంది అనవసరం. బైబిలు ఏమని చెబుతుందంటే, "... అబద్ధికులందరును ... అగ్ని గంధకములతో మండు గుండములో పాలుపొందుదురు; ఇది రెండవ మరణము" (ప్రకటన 21:8).

పౌలు యొక్క మాటలు మనపై పెద్ద సవాలు విసరుతుంది: "మీరు అబద్ధమాడుట మాని ప్రతివాడును తన పొరుగువానితో సత్యమే మాటలాడవలెను" (ఎఫెసీయులకు 4:25బి). మనం సత్యమునే పలుకవలెనని కోరియున్నాడు, "కాబట్టి అన్యజనులు నడుచుకొనునట్లు మీరికమీదట నడుచుకొనవలదని ప్రభువునందు సాక్ష్యమిచ్చుచున్నాను" (ఎఫెసీయులకు 4:15). యితరుల్లాగ నమ్మకంగా ఉండటం ఎంతో కష్టమైన పని అని తెలుసుకుంటున్నాం; ఏదెలావున్నా మనం అంతా నిజాయితీని రుజువుచేసే పరీక్షలో పాల్గొనవలసిందే. ఈ అబద్ధాలెందుకు అడ్డం పెట్టుకుంటారంటే ఏదో తాత్కాలికంగా తప్పించుకోడానికి. తర్వాత సత్యమును చెప్పుటకంటె అబద్ధమాడుట లాభకరమని లేక తక్కువగా బాధించునని నీవు ఆలోచిస్తావు. అబద్ధమాడుటను దేవుడు తేలికగా చూడడు, "అబద్ధమాడు నాలుక" ఆయనకు అసహ్యము (సామెతలు 6:16, 17).

**ఆశబోతుతనానికి ఒక పరీక్ష**

నీవు ఎక్కడికి వెళ్ళినావు అని ఎలీషా గేహజీని అడిగినప్పుడు గేహజీ అబద్ధం చెప్పినాడు. అంటే ఆ సమయానికి తన యజమానునికి అబద్ధం చెప్పడంలో దేవుడే అంగీకరిస్తాడు అని (4:27 చూడు) – కాని అది కాదు. ఎలీషాకు ముందుగానే దేవుడు విశదం చేశాడు. అందుకే ప్రవక్త యిలా అన్నాడు: "–ఆ మనుష్యుడు [నయమాను] తన రథము దిగి నిన్ను ఎదుర్కొనుటకు తిరిగి వచ్చినప్పుడు నా మనస్సు నీతోకూడ రాలేదా?" (5:26ఎ; దీన్ని యోహాను 1:48తో పోల్చు). ఈ విధంగా గేహజీ చేసిన పని బట్టబయలైంది.

ఎలీషా అతనితో అన్నాడు, "ద్రవ్యమును వస్త్రములను ... సంపాదించుకొనుటకు యిది సమయమా?" (5:26బి). డబ్బుకోసం తన సేవకుడు చేసిన ప్రణాళికను అతని హృదయ తలంపులను ప్రవక్త చదవగల్గినాడు: "... ఒలీవచెట్ల తోటలను ద్రాక్షతోటలను గొఱ్ఱెలను ఎడ్లను దాసదాసీలను సంపాదించుకొనుటకు యిది సమయమా?" (5:26బి, సి). ఈ విధంగా గేహజీ అత్యాస బైటపడింది.

యెహోవా ప్రవక్తలు, ఇశ్రాయేలు, ఆరాములోవున్న అబద్ధ ప్రవక్తల్లాంటివారు కాదని నయమానుకు చూపించడం ఇదే మంచి తరుణం. దేవుని వరములను డబ్బుతో కొనలేము.

దేవుని మహా కృప కనికరాలవల్ల వ్యక్తిగతంగా మేలు పొందడానికి యిది సమయం కాదు, యిక అబద్ధాలకు, మోసాలకు యిది సమయం కాదు; యిక యిలాంటి వాటికి సమయాలే లేవు.

గేహజీ తన దురాశను నెరవేర్చుకోడానికి ఏమైన చేయడానికి సిద్ధమేనని బైబలు చెప్పడం లేదు. వాస్తవానికి ఎలీషా దగ్గర పని నేర్చుకోడనికి అతనెంతో అసక్తితో చేరాడు. బహుశ అతను అనుకొనివుండవచ్చు. ఒక ప్రవక్తగారి చెంత ఉండి పనిచేయడమంటే తన జీవితం హాయిగా ఉంటుందని. అలా అనుకుంటే అతడు మొదట్లోనే భంగపాటు నెదుర్కొనేవాడే. అతని ఆలోచనలు యిలా ఉంటాయని నేను ఊహించుకుంటున్నాను: "మాకేమో ఉన్నదే తక్కువ – ఎవరైన ఏమైన యిస్తే ఎలీయాగారు తిరిగి యిచ్చేస్తుంటాడు [4:42 చూడు]! మా గురువుగారి దగ్గర కాస్తంత బిజినెస్ మైండ్ గనుకుంటే యిప్పటికి మేమిద్దరం ఎంత ధనవంతులమై పోయేవాళ్ళమో!" అనుకున్నాడు. మరలా, ఈ గేహజీ మనసేంటో మనకు తెలియదుగాని, ఒకటి మాత్రం వాస్తవం: దురాశ అనే పరీక్షలో అతడు తిరుగులేకుండ ఓడి పోయాడు – ఫెయిలయ్యాడు.

ఈ దురాశ (తనదికానిదాన్ని ఆశించడం) అనేది అనాదికాలంగా మానవకోటికున్న పెద్ద సమస్యే. పాత నిబంధనలో, పది ఆజ్ఞలలో ఆఖరి ఆజ్ఞ, "నీ పొరుగువాని యిల్లు ఆశింపకూడదు ..." (నిర్గమకాండము 20:17). క్రొత్త నిబంధనలో కూడ యేసు యిలా అన్నాడు, "మరియు ఆయన వారితో – మీరు ఏవిధమైన లోభమునకు ఎడమియ్యక జాగ్రత్తపడుడి; ఒకని కలిమి విస్తరించుట వాని జీవమునకు మూలము కాదనెను" (లూకా 12:15). మానవకోటి పాప స్వభావాన్ని పౌలు వివరిస్తూ, "ప్రజలు దురాశతో నిండుకొని యున్నారు" అని అంటున్నాడు (రోమీయులకు 1:29). యింకా యిలా అన్నారు, "మనుష్యులు ... ధనాపేక్షులు ... దేవునికంటె సుఖానుభవమునెక్కువగా ప్రేమించువారు" (2 తిమోతి 3:2–4).

ఈ దురాశ అనే పాపం అందరికి సంప్రాప్తించింది. బీదలకు కావలసింది తరచుగా వారికి లేదు. సంపన్నులకేమో వారు కోరుకున్నదంతా లేదు. హెబ్రీ గ్రంథకర్త మనందరికి ఒక సవాలునిస్తున్నాడు: "ధనాపేక్షలేనివారై మీకు కలిగినవాటితో తృప్తిపొందియుండుడి" (హెబ్రీయులకు 13:5). ఈ దురాశ అనేది గేహజీ హృదయాన్నెలా కాల్చివేసిందో ఎలీషా గ్రహించాడు. ఎప్పుడూ సిద్ధంగావుండే ఈ దురాశ, అత్యాశ అనే శోధనకు మనం ఎప్పుడు గురవుతామో ప్రభువుకు బాగా తెలుసు: "–నిన్ను ఏమాత్రమును విడువను, నిన్ను ఎన్నడును ఎడబాయను అని ఆయనే చెప్పెను" (హెబ్రీయులకు 4:13). ఈలాంటి అత్యాశ అనే పరీక్షనెదుర్కోడానికి ప్రభువు మనకు సహాయం చేయును గాక!

## గేహజీ విషాదం (5:27)

గేహజీ తన యొక్క అపనమ్మకత్వం బట్టబయలైనప్పుడు ఎంత కలవరపడ్డాడో నీవు ఊహించుకోగలవా? ఏదైతేనేం, యింకా భయంకరమైంది వచ్చేదివుంది, ఎలీషా యిలా అన్నాడు: "కాబట్టి, నయమానునకు కలిగిన కుష్ఠు నీకును నీ సంతతికిని సర్వకాలము[11] అంటియుండుననెను" (2 రాజులు 5:27ఎ). ఎంతోమంది అంటారు యిది "అలంకార ప్రాయమైన తీర్పు"; మరికొందరు, "నేరానికి తగిన శిక్ష" అని అంటారు.

కొందరిలా వాదించవచ్చు, "ఒక్క నిమిషం ఆగుతారా. గేహజీ ఎందుకు శిక్షించబడి నాడో నేనర్థంచేసుకున్నాను, మరి అతని సంతతివారిని ఎందుకు శిక్షించాలి? వారేమి

తప్పూ చేయలేదుగదా!" మోషే ధర్మశాస్త్రం దేవుడు దర్శించునని (తీర్పుతీర్చుటకు) చెప్పెను, "... నన్ను ద్వేషించువారి విషయములో మూడు నాలుగు తరముల వరకు, తండ్రుల దోషమును కుమారుల మీదకు రప్పించుచు ..." (నిర్గమకాండము 20:5; చూడు నిర్గమకాండము 34:7; సంఖ్యాకాండము 14:18; ద్వితీయోపదేశకాండము 5:9). క్లైడ్ మిల్లర్ అనేవాడు, "యింత కఠినమైన శిక్ష పడిం దంటే దానివెనుకవున్న అర్థమేమంటే అది పాపిని దాటి యితరులకు కూడ నష్టంచేస్తుందంటే ఆ పాపమెంత భయంకర పాపం. మరేది లేదని అర్థం."[12] యఫ్. డబ్ల్యూ. కృమాచర్ గారంటారు, "*దేవునితో* వ్యాజ్యం చేయగలవారితో మనమేం చేయగలం చెప్పండి."[13]

నా ఉద్దేశమేమంటే, ఆ పాప *ఫలితాలు* యితరులకు సంప్రాప్తిస్తాయి, వారి మీద పడతాయి. అంతేగాని ఆ దోషముయొక్క *అపరాధమును* కాదు. ఈ రోజున మనం మోషే ధర్మశాస్త్రం క్రిందలేము. ఏమైనప్పటికి మనం చుట్టువున్న పరిస్థితులను గమనించినట్టయితే, "తండ్రుల పాపం" పిల్లలమీదకు రావడం (నిర్గమకాండము 20:5; NIV) అనేది నిజమేనని గ్రహిస్తున్నాం.

- నిందలపాలైన తలిదండ్రులకు పుట్టిన కుమారుడు తన స్వంత పిల్లల ముందు నిందపాలైనవాడే.
- విడాకులు తీసుకున్న వారి కుమారుడు/కుమార్తె కూడ విడాకుల దారిలోనేవుంటాడు.
- త్రాగుబోతు తండ్రికి పుట్టినవాడు తాగుబోతు అయ్యే అవకాశముంది.

నా ఉద్దేశంలో నేను చెప్పేదేమంటే, మీ తలిదండ్రులు గాని, మీ తాతలు, మామ్మలు ఏదైనా తప్పుచేశారంటే, నీవు కూడ చేసే అవకాశమున్నది కదా? కాదు! నీవు దేవుని సహాయంతో ఆ కాలచక్రాన్ని తెంచివేయవచ్చు. అందుకు నేను చెప్పేదేమిటంటే, నీవు పాపం చేయడానికి పాలుపడినావంటే దాని ఫలితాలు పర్యవసానాలేంటో ఆలోచించడంతో పాటు ఆ ప్రభావం యితరులమీద కూడ పడుతుందన్న సంగతి మరువవద్దు. దీనివల్ల నిన్ను ప్రేమించే నీ ఆప్తులు ఎంతో బాధపడతారు.

తీర్పు ప్రకటించబడింది, శిక్ష కూడ వెంటనే పడింది. గేహజీ, "మంచువలె తెల్లనైన కుష్ఠము గలిగి [ఎలీషా] ఎదుటనుండి బయటికి వెళ్లెను" (2 రాజుల 5:27బి; దీని సంఖ్యాకాండము 12:10తో పోల్చి చూడు). ఒక్క క్షణంలో గేహజీ యొక్క దురాశ అదృశ్యమైపోయింది. అతడేమి గొప్ప ఆసామి ఎన్నటికి కాదు, అతనికి సేవకులు ఎవరూ ఉండరు. దానికితోడు, అతడు సమాజంనుండి వెలివేయబడి ఒంటరి బ్రతుకుతో తన సశేష జీవితాన్ని గడపాల్సివుంది. యిక అతని ఆస్తిపాస్తుల్ని ఎవడూ ముట్టనే ముట్టడు.[14]

ఈ లోకం పాపాన్ని ఎంతో చులకనగా చూస్తుంది. పాపం చేయడం శిక్షకు దారితీస్తుంది అన్న సత్యాన్నెంతో ఎగతాళిగా చేస్తారు. యిక్కడ కుళ్ళి పోయి కంపుకొట్టే గేహజీ శరీరాన్ని చూచి, "విశ్వాసఘాతకుల మార్గము కష్టము" (సామెతలు 13:15; KJV) అని తెలుసుకోవచ్చు. ఈ రోజుల్లో శిక్షలు శరీర సంబంధమైనవికావు గాని ఆత్మీయమైనవి అన్నంత మాత్రాన అవి తక్కువ కావు. పౌలు యిలా వ్రాస్తున్నాడు, "పాపమువలన వచ్చు జీతము మరణము" (రోమీయులకు

6:23ఎ) – ఆత్మీయ మరణము (ఎఫెసీయులకు 2:1 చూడు), దేవునినుండి వేరైన (యెషయా 59:2; 2 థెస్సలొనీకయులకు 1:9). “వారివారి పాపంలో చచ్చేవారునుద్దేశించి” యేసు యిలా అన్నాడు, “నేను వెళ్లుచోటికి (పరలోకమునకు) మీరు రాలేరు” (యోహాను 8:21).

ఒకవేళ నీలో క్షమించబడని పాపముంటే – ఒక్క క్షణం కూడ సందేహించవద్దు – వెంటనే దేవుని కృపమీద పూర్తిగా ఆధారపడుము! “యెహోవా మీకు దొరుకు కాలమునందు ఆయనను వెదకుడి ఆయన సమీపములో ఉండగా ఆయనను వేడుకొనుడి” (యెషయా 55:6). యోహాను వ్రాస్తున్నాడు, “మన పాపములను మనము ఒప్పుకొనినయెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును” (1 యోహాను 1:9). నీ పాపాన్ని ఒప్పుకో ఆయన నిన్ను బహుగా ఆశీర్వదించడానికి గాను ఆయన చిత్తాన్ని నీవు నెరవేర్చుము. యింకా ఆలస్యంకాకముందే అది చేయుము (హెబ్రీయులకు 3:13; 2 కొరింథీయులకు 6:2)!

## ముగింపు

2 రాజులు 5లోని మన పాఠంలో నయమానుకు గేహజీకి మధ్యగల తారతమ్యాన్ని చూచాము. ఈ రోజున మీరు కూడ ఒక నయమానువలె యుండవచ్చు: మీరు కూడ మీ కుష్ఠు అనే పాప రోగాన్నుండి శుద్ధులవవచ్చు. అలా దేవుని సేవకులవవచ్చు, “ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము; అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసునందు నిత్యజీవము” (రోమీయులకు 6:23). క్రీస్తు మిమ్ములను తన రక్తము ద్వారా శుద్ధిచేస్తారు (1 పేతురు 1:18, 19)! ఈ రోజే ఆయన వద్దకు రమ్ము!

---

సూచనలు

[1]ఈ ప్రతిపాదనను Charles Swindoll, “Naaman and Gehazi: Characters in Contrast,” రేడీయో ప్రసంగమునుండి. [2]M. A. Macleod, “Gehazi,” in *The International Standard Bible Encyclopedia*, rev., ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1982), 2:423. [3]M. R. Wilson, “Gehazi,” in *The Zondervan Pictorial Encyclopedia of the Bible,* ed. Merrill C. Tenney (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1976), 2:670. ఈ కథ తరువాత పాఠములో ముగించబడును. [4]Warren W. Wiersbe, *Be Distinct* (Colorado Springs, Colo.: Victor, 2002), 36. [5]Both Naaman and Gehazi used a form of *shalom* (Adam Clarke, *The Holy Bible with a Commentary and Critical Notes*, vol. 2, *Joshua - Esther* [New York: Abingdon Cokesbury Press, n.d.], 499). [6]“బతిమాలెను” అనే మాట గేహజీ తొలిగా మార్యాదను బట్టి వద్దన్నాడని సూచిస్తుంది. [7]Clyde M. Miller, *First and Second Kings*, The Living Word Commentary series, vol. 7 (Abilene, Tex.: A.C.U. Press, 1991), 337. [8]C. F. Keil and F. Delitzsch, “1 and 2 Kings,” *Commentary on the Old Testament*, vol 3, *1 and 2 Kings, 1 and 2 Chronicles, Ezra, Nehemiah, Esther* (Peabody, Mass.: Hendrickson Publishers, 1989), 322. [9]26వ వచనములోని ఎలీషా మాటలు గేహజీ ఆలోచనలని తెలుపుతున్నారని అనేక రచయితలు నమ్ముతున్నారు. (ఒక ప్రాచీన తరగము (Targum) అనేది అరమిక్ భాషలో తర్జుమా చేయబడిన పాత నిబంధనలోని కొంత భాగము యిలా చేర్చుతుంది, “అలా చేయుటకు తన హృదయములో నిశ్చయించుకొనెను.” [10]Sir Walter Scott, *Marmion* [1808], 6.17; quoted in John Bartlett, *Bartlett's Familiar Quotations*, 16th ed., ed. Justin Kaplan (Boston: Little, Brown, and Co., 1992), 378.

[11]గేహజీ వివాహము చేసుకోలేదు, కుష్ఠ వ్యాధి సంకోచించునట్లు అతని సంతానము లేదు అని గుర్తించబడింది. కుష్ఠ వ్యాధిగలవానిని ఎవరూ వివాహము చేసుకొనరు గనుక ఇది నిజమై ఉండవచ్చు. [12]Miller, 337. [13]F. W. Krummacher, *Elisha, a Prophet for Our Times* (Grand Rapids, Mich.: Kregel Publications, 1993), 218. [14]మిర్యాము స్వస్థత పొందినట్టు గేహజీ కూడ మారుమనస్సు పొంది స్వస్థత పొందియుండవచ్చును (సంఖ్యాకాండము 12:10–15). 8వ అధ్యాయములో రాజు యెదుట గేహజీ ప్రత్యక్షుడైనందున ఈ తీర్మానానికి వచ్చియుండవచ్చు. ముందుగా చూచినట్టే 8:1–6లోని సంఘటనలు 4:38లోని కరువుతో సంబంధము ఉంది, కావున యిది నయమాను కథకు పూర్వమే జరిగియుండవచ్చును. ఎలీషా దగ్గరనుండి వెళ్లిపోయిన తరువాత గేహజీకి ఏమి జరిగినదో బైబిలు తెలియజేయదములేదు.

